manachourasta

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 240 | ఆదివారం | 09.03.2025

## ఒక్క రోజే..

# 5,461 కేసులు పరిష్కారం

- రూ. 1.03 కోట్ల సెటిల్‌మెంట్
- లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం
- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ రవీంద్ర శర్మ







పేరుకుపోతున్న కేసులను తగ్గించేందుకు జిల్లా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రత్యేక దృష్టి సారించింది. ముఖ్యంగా కుటుంబ తగాదాలు, సివిల్ కేసులతో ప్రజలు కోర్టుల చుట్టూ తిరుగూ కాలం వృథా చేసుకోవడంతో పాటు ఆర్థికంగా నష్టపోతున్నారని గుర్తించి అలాంటి వారిని విముక్తులను చేయాలని నిర్ణయించింది. అందులో భాగంగా శనివారం జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించింది. ఆరు బెంచ్‌లతో సాగిన ఈ లోక్ అదాలత్‌లో ఒక్క రోజే 5,461 కేసులకు పరిష్కార మార్గం చూపింది. ఇందుకు గాను రూ.1.03 కోట్లు సెటిట్‌మెంట్ అయినట్టు న్యాయ సేవా సంస్థ ప్రకటించింది. - మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి

2 లో



## ఏర్పాట్లన్నీ పక్కాగా ఉండాలి

- ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై ఎమ్మెల్యే కడియం సమీక్ష

4 లో

## మహిళలకు కలెక్టర్ శుభాకాంక్షలు



**జనగామ, మన చౌరాస్తా :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్ని శాఖల్లో గ్రామ, మండల, జిల్లా స్థాయి వరకు విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులు, జిల్లాలోని మహిళందరికీ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుభాకాంక్షలు ఒక ప్రకటనలో తెలిపారు. సృష్టికి మూలం స్త్రీ అని.. పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేస్తూ విజయాలు సాధిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుతున్నారని, వారందరూ స్ఫూర్తి దాయకమన్నారు. ఈ నెల 10న కలెక్టరెట్ లోని కాన్ఫెరెన్స్ హాల్‌లో మధ్యాహ్నం 2 గంటలకు జిల్లా మహిళ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు కలెక్టర్ ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

General News




# లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం

- ఒక్క రోజే 5,461 కేసులు పరిష్కారం
- రూ. 1.03 కోట్లు సెటిల్‌మెంట్
- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రధాన న్యాయమూర్తి రవీంద్ర శర్మ





**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :** లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులకు సత్వర లభిస్తుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్ర శర్మ అన్నారు. జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో శనివారం కోర్టులో నిర్వహించిన లోక్ అదాలత్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఇరు పక్షాలు రాజీ పడే కేసులు సెటిల్ చేసుకుంటే సంవత్సరాల కాలం వృథా కాకుండా ఉంటుందన్నారు. 29 రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రం జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు పరిష్కరించి ముందుందన్నారు. ముఖ్యంగా కుటుంబ తగాదాలు, సివిల్ కేసులను తగ్గించేందుకు ఈ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జనగామ ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ లోక్ అదాలత్‌లో ఆరు బెంచులను వేసి ఒక్క రోజులోనే 5,461 కేసులు పరిష్కరించారు. ఇందులో 4,959 క్రిమినల్ కేసులు, 353 ప్రీ లిటిగేషన్, 135 సివిల్, 14 యాక్సిడెంట్ కేసులు ఉన్నాయి. ఈ మేరకు రూ. కోటి 3 లక్షల 80 వేల 378లను సెటిల్ చేసినట్లు ప్రకటించారు. కాగా, మొదటి బెంచ్‌లో ప్రధాని న్యాయమూర్తి రవీంద్ర శర్మ, మెంబర్ గా కే.చంద్రశేఖర్ అడ్వకేట్, రెండవ బెంచ్‌లో జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ సెక్రెటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్, మెంబర్‌గా సిహెచ్.కిరణ్ కుమార్ అడ్వకేట్, మూడో బెంచ్‌లో సీనియర్ సివిల్ జడ్జ్ సుచరిత, మెంబర్‌గా ఎన్ సంధ్యారాణి అడ్వకేట్, నాలుగో బెంచ్‌లో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి.శశి, మెంబర్ గా బి.స్వప్న అడ్వకేట్, ఐదో బెంచ్‌లో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.సందీప, మెంబర్‌గా జి.రేఖ అడ్వకేట్, ఆరో బెంచ్‌లో స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ డి.వెంకట్రాం నరసయ్య కేసులు పరిష్కరించారు.

# ఇంటినే కాదు.. దేశాన్ని చక్కదిద్దుతరు

- మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్నరు
- జనగామ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్



**జనగామ, మన చౌరాస్తా :** మహిళల శక్తియుక్తులు ఎవరూ అంచనా వేయలేరని, వారు తలుచుకుంటే ఇంటినే కాదు.. దేశాన్ని చక్కదిద్దుతారని జనగామ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జనగామ మండలం శామీర్ పేట పంచాయతీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శివరాజ్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజ అభివృద్ధిలో మహిళలు పాత్ర కీలకం అన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను ఘనంగా సత్కరించారు. అనంతరం వారితో కలిసి గ్రామ పంచాయతీ ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో కార్యదర్శి స్వప్న, మహిళా సంఘాల నాయకులు అఫ్జల్ బీ, వహీదా, లావణ్య, కరుణ, అంగన్‌వాడీ సిబ్బంది వినోద, స్వరూప, జ్యోతి, భాగ్య ,ఇందిరా, రాధిక, సరిత ,కవిత, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కౌసల్య, లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్రవెల్లి ఆనందం, బాల్నే సుధాకర్, కంసాని భాస్కర్ రెడ్డి, సాదం మధుసూదన్, తాండ్ర ప్రవీణ్, పృథ్వీ రాజ్, యూత్ కాంగ్రెస్ జనగామ మండల అధ్యక్షుడు ప్రకాష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు జిల్లెల రాజశేఖర్, గద్ద నవీన్, రాజు, శివ, కిషన్ పాల్గొన్నారు.

## ప్రజావాణి పునఃప్రారంభం

**జనగామ, మన చౌరాస్తా :** ఈ నెల 10 నుంచి ప్రజావాణి కార్యక్రమం పునఃప్రారంభం కానుంది. వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కోడ్ కారణంగా ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా పడిన విషయం తెలిసిందే. అయితే ఈ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ముగిసినందున తిరిగి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినతుల స్వీకరణ కార్యక్రమం సోమవారం నుంచి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ లో, అలాగే మండల స్థాయిలో కూడా యథావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ వెల్లడించారు.



## మహిళా లోకానికి బీజేపీ పెద్దపీట

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేశ్

**జనగామ, మన చౌరాస్తా :** మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత ప్రధాని మోడీకే దక్కుతుందని, మహిళల అభివృద్ధికి కృషి చేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ అని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేశ్ అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేపీ మహిళా మోర్చ అధ్యక్షురాలు కత్తుల లక్ష్మి అధ్యక్షతన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సౌడ రమేశ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశ మొట్టమొదటి పౌరురాలుగా ద్రౌపతి ముర్మును నియమించిన ఘనత బీజేపీకే దక్కుతుందన్నారు. ఇటీవల ఢిల్లీలో తమ పార్టీ మహిళా ముఖ్యమంత్రిగా రేఖ గుప్తాకు అవకాశం ఇచ్చిందన్నారు. గడిచిన 10 సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ వస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే మహిళలను కాపాడేందుకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేసిందన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా ఇంచార్జ్ మాలతిరెడ్డి, మాజీ కౌన్సిలర్ బుడుగుల శ్రీలత, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేశ్, మండల అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, రజిత, శ్వేత, అశ్విని, హరిచంద్రగుప్తా, దేవరాజు, ఎల్లయ్య, అశోక్, నవీన్ రెడ్డి పాల్గొన్నారు.

## ‘పంచతంత్ర’లో ఘనంగా సైన్స్ ఫెయిర్



**చేర్యాల, మన చౌరాస్తా :** మండల కేంద్రంలోని పంచతంత్ర పాఠశాలలో సైన్స్ ఫెయిర్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేర్యాల సీఐ శ్రీను, ఎస్సై నిరేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్స్ చూసి వారిని ప్రశంసించారు. సీఐ మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ చూపాలని, అది నిత్య జీవితంలో మనకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, మహిళా మణులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాల మేనేజ్మెంట్ సీఐ, ఎస్సైలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Local News



# ఏర్పాట్లన్నీ పక్కాగా ఉండాలి

- ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలన
- అధికారులతో ఎమ్మెల్యే కడియం సమీక్ష

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన ఏర్పాట్లు అన్నీ పక్కాగా ఉండాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డీసీపీ రాజమహేంద్ర నాయక్‌తో కలిసి సీఎం పర్యటన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముందుగా ఆర్టీసీ గ్రౌండ్స్ లో వంద పడకల ఆసుపత్రి నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. త్వరగా స్థలాన్ని చదును చేయించాలన్నారు. సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ఆవరణలో డిగ్రీ కాలేజ్ నిర్మాణం పనులు చేపట్టాల్సి ఉన్నందున అందుకు అనువైన స్థలాన్ని సందర్శించి పరిశీలిస్తూ వెంటనే పరిశుభ్రం చేయించాలన్నారు. తదనంతరం పాలకుర్తి రోడ్డులోని శివునిపల్లిలో స్థలాన్ని సందర్శించి పబ్లిక్ మీటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని రోడ్లు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా పోలీస్ అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల నిర్మాణ స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఘనపూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు రూ.800 కోట్ల నిధులు మంజూరయ్యాయని, అధికారులు సమన్వయంతో పనులను వేగవంతం చేయాలన్నారు. యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బంజారా భవన్, సమీకృత రెవెన్యూ డివిజన్




కార్యాలయ సముదాయం, విద్యుత్ సబ్ స్టేషన్లు, ఏడు మండలాల వారీగా ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల్లో ఇందిరమ్మ ఇండ్లు, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా మంజూరైన రోడ్లకు, చిల్పూర్, వేలేరు మండలాల్లో ఎంపీడీఓ కార్యాలయలకు స్థల పరిశీలన చేసి పెట్టుకోవాలన్నారు. అదేవిధంగా ఆర్ఎస్ ఘన్‌పూర్ స్టేషన్ రిజర్వాయర్ నుండి నవాబ్ పేట రిజర్వాయర్ వరకు కాలువ నిర్మాణ పనులకు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ప్రణాళికాబద్ధంగా తగిన అన్ని అభివృద్ధి పనులకు చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల మ్యాప్‌లను వివరించారు. అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ ఏర్పాట్లను చేపట్టాలన్నారు. సమీక్షలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, ఆర్డీఓలు గోపిరామ్, వెంకన్న, ఏసీపీ భీం శర్మ, ఆర్ అండ్ బి ఎస్ఈ వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ ఎస్ఈ సుధీర్, డీపీవో స్వరూప, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళా జర్నలిస్టుకు సన్మానం

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన 'మన చౌరాస్తా' మహిళా జర్నలిస్టు పోచంపల్లి రజిత శ్రీనువాస్‌ను లయన్స్ క్లబ్ బచ్చన్నపేట ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ స్త్రీ అన్ని రంగాల్లో ముందుండాలని, స్త్రీ లేకపోతే జననం లేదని, స్త్రీ లేకపోతే గమనం లేదని, స్త్రీ లేకపోతే జీవం లేదన్నారు. మహిళలు పురుషులకు దీటుగా ప్రతి రంగంలో ముందుండాలన్నారు. బచ్చన్నపేట మండల మహిళా జర్నలిస్టు పోచంపల్లి రజిత శ్రీనువాస్ అందరికీ ఆదర్శం అన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, ముశిని రాజు, జిల్లా లయన్స్ క్లబ్ సభ్యులు జిల్లా రాజేశ్వర్, శ్రీనివాస్ రెడ్డి, పూర్ణచందర్, కనకయ్య, తిర్మల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం

**బచ్చన్నపేట, మన చౌరస్తా :** సృష్టికి మూలం స్త్రీ.. అలాంటి గొప్ప స్త్రీ మూర్తి నేటికి సమాజంలో అసమానతలను ఎదుర్కొంటుంది. ఈ క్రమంలో మహిళలూ వివిధ రంగాల్లో సాధించిన విజయాలు అభినందించేందుకు, లింగ సమానత్వంపై ప్రపంచవ్యాప్తంగా అవగాహన కల్పించేందుకు ప్రతి ఏటా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్టు వక్తలు అన్నారు. శనివారం బచ్చన్నపేలో జరిగిన వేడుకల్లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్, ఎంపీడీవో మల్లికార్జునరావు, పంచాయతీ సెక్రెటరీ చారి, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను బచ్చన్నపేట ఎస్సై హమీద్ పట్టుకున్నారు. మండల పరిధిలో శుక్రవారం అర్ధరాత్రి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నట్లు బచ్చన్నపేట పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు బచ్చన్నపేట సమీపంలో పోలీసులు ఇసుక తరలిస్తున్న దాచేపల్లి అశోక్, యాట నరేశ్‌లకు చెందిన ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేశారు.



# జనగామ పీఎస్‌లో మహిళా దినోత్సవం

- మహిళా పోలీసులను సన్మానించిన సీఐ దామోదర్ రెడ్డి

**జనగామ, మన చౌరాస్తా :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జనగామ పోలీస్ స్టేషన్‌లో మహిళా పోలీసులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీఐ దామోదర్ రెడ్డి ఆధ్వర్యం కేక్ కట్ చేశారు. అనంతరం మహిళా పోసుసులను ఆయన శాలువాతో సన్మానించి మాట్లాడారు. పోలీసు ఉద్యోగంలో నిమగ్నమై అటు కుటుంబాన్ని, ఇటు ఉద్యోగం పట్ల బాధ్యతలు నిర్వహిస్తూ, 24 గంటలు సేవలందిస్తున్న మహిళలను అభినందించారు.



## చేర్యాల పోలీస్‌స్టేషన్‌లో ఉమెన్స్ డే..

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల పోలీస్ స్టేషన్‌లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీను ఆధ్వర్యంలో మహిళా పోసులైన ప్రొబేషనరీ ఎస్సై సమత, సిబ్బంది మంజుల, కవితను శాలువాతో ఘనంగా సన్మానించి కానుకలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నరేందర్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# అబ్బో.. అదరగొట్టిన కరీనా..!

కరీనా కపూర్ ఐఐఎఫ్ఏ అవార్డుల కోసం జైపూర్ ఎయిర్‌పోర్ట్ లో న్యూస్‌పేపర్ డ్రెస్‌లో కనిపించింది అందరినీ ఆశ్చర్య పరిచింది. 25వ ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ అవార్డ్స్ (ఐఐఎఫ్ఏ) వేడుకలకు హాజరవ్వడానికి చాలా మంది బాలీవుడ్ ప్రముఖులు జైపూర్‌కు వెళ్తున్నారు. ఐఐఎఫ్ఏ కోసం జైపూర్‌కు వచ్చిన అనేక మంది ప్రముఖులలో కరీనా కూడా ఉంది. కాగా, ఈ వెంట్‌కు వెళ్తున్న సమయంలో అందిరి చూపు తన వైపే ఉండేలా ఈ ముద్దుగుమ్మ న్యూస్ పేపర్ వింటేజ్ జాన్ గల్లియానో బ్రేజర్, స్కర్ట్ సెట్ ధరించి స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. అంతే కాకుండా ఈ ఫొటోస్ ముద్దుగుమ్మ షేర్ చేస్తూ.. కరీనా సెల్ఫ్ ప్రేమ.. హ్యాపీ ఉమెన్స్ డే అంటూ ఈ ఫొటోస్ షేర్ చేసింది. ప్రస్తుతం ఈ పిక్స్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. కళ్లు చెదిరే అందం, బ్లాక్ సన్ గ్లాసెస్ ధరించి, చేతిలో నల్లటి బ్యాగ్‌తో ఈ బ్యూటీ చూడటానికి చాలా ఫర్ఫెక్ట్‌గా కనిపించింది. ఇక కరీనా, సైఫ్ అలీళఖాన్‌ను 2012లో వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. వీరికి ఇద్దరు కుమారులు కూడా ఉన్నారు. ఇక రీసెంట్‌గా సైఫ్ అలీఖాన్‌పై గుర్తు తెలియని దుండగుడు దాడి చేయడంతో ఈ బ్యూటీ తన కుమారుల ప్రైవసీ విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటున్నట్లు తెలుస్తోంది.

